దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన కథ

నిజం



లేవగానే టేబుల్ మీదున్న డైరీ తీశాడు భాస్కరం. కొత్త సంవత్సరం డైరీ అది. అందులో మొదటి పేజీలో రాత్రి రాసుకున్న "కొత్త సంవత్సరం నిర్ణయాలు"న్నాయి.

"మొదటిది — అబద్ధం ఆడరాదు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిజమే చెప్పాలి. హరిశ్చంద్రుడికన్న ఎక్కువగా కష్టాలు పడతారా ఎవరయినా? అబద్ధమాడడమంటే మనల్ని మనం మోసం చేసుకోవడంలాంటిది. దొంగలకి మనకి తేడా ఏమిటి?

రెండవది — చెడ్డ అలవాట్లు మానాలి. 'చెడు' అంటే సిగిరెట్లు, మందు అన్న మాట.

మూడవది — ప్రతి మనిషి తన మనసులోని 'చిన్నతనం' అట్టే పెట్టుకోవాలి. చిన్నతనం అంటే చేయంచి పనిచేసి సిగ్గుపడడంకాదు. పసిపాప కంట్లో మనం వేలు పెట్టేందుకు ప్రయత్నించినా వాళ్ళు కళ్ళు మూసుకోరు. అంత అమాయకత్వం వాళ్ళది. పలకని శుభ్రంగా తుడిస్తే ఎంత చక్కగా ఉంటుంది? దానిమీద ఏమయినా రాయచ్చు. అందరూ అలా ఉన్ననాడు ప్రపంచం ఎంత సుందరంగా ఉంటుంది?"

ఇంకా పూర్తి కాకుండానే "కాఫీ అయింది. ముఖం కడుక్కున్నారా లేదా?" అంటూ వచ్చింది శ్యామల.

డైరీలోంచి తలెత్తి ఆమెవంక చూశాడు భాస్కరం. "కొత్త సంవత్సరం కొత్త నిర్ణయాలతో ప్రారంభిస్తున్నాము.. అందరం తు. చ. తప్పకుండా ఆచరించాలి" అన్నాడు.

"కాఫీ తాగాక. ముందు ముఖం కడగండి బాబు."

"కడగరాదూ నువ్వే?"

"ఎంతిస్తారేమిటి?... ఇదేమయినా పెళ్ళనుకున్నారా ఏమిటి? మీకు అయి చాలాకాలం అయింది స్వామి."

"ఎదురుగా నువ్వు కనబడుతూ అవలేదని అనుకుంటే పూరుకుంటావా?... ఈ రోజు నుంచి అబద్ధాలాడదలుచుకోలేదు."

"అయితే ఇన్నాళ్ళూ మీరు అబద్ధాల పుట్టన్నమాట" నవ్వింది శ్యామల.

"అలా కాదోయ్. ముఖ్యమయిన విషయాలు శ్రద్ధగా వినాలి మరి."

"చెప్పండి గురువుగారు" అంటూ కూర్చుంది శ్యామల.

"చెప్పానుగా. మొదటిది మనసు నిర్మలంగా ఉంచుకోవాలి. పసిపిల్లల కళ్ళు చూశావా ఎప్పుడయినా?"

"ఇద్దరు పిల్లల్ని పెంచుతున్న తల్లిని తెలుసా?" అంది సగర్వంగా.

"తెలియదు. ఎవరి పిల్లలేం?"

"ఛప్ వెధవమాటలు!... సరే పసిపిల్లల కళ్ళు చూశాను."

"అంత అమాయకంగా ఉండాలి మనసు. రెండవది అబద్ధం ఆడరాదు. ఇదివరకు మాట వేరు. ఇకముందు ఎట్టి పరిస్థితుల్లోనూ నిజమే మాట్లాడాలన్నమాట."

"అయితే తమరు హరిశ్చంద్రుడన్నమాట! నేను చంద్రమతి రోల్ వేయలేనండి బాబు. మరెవర్నయినా చూసుకోండి."

"ఈ క్షణంలో చూసుకుంటాను. ఇప్పుడన్నమాట కాగితంమీద రాసివ్వు."

''మంచి హుషారుగావుండే అబ్బాయిగారి పని. తల నెరిసిపోతోంది మాస్టార్జూ, మీ పక్కన చంద్రమతి ఇంకెవరండీ వేసేది? నేనిచ్చిన చెల్లు కాగితం చూసుకుంటూ బాధపడాలిసిందే.''

''ప్చ్. సాయంత్రానికి పదిమంది ఆడపిల్లల తండ్రులు ఇంటిముందు నిలబడతారు. ఆ అమ్మాయిల్లో ఎవరు బావున్నారో సెలెక్షన్ నువ్వే చేద్దువుగానిలే – మాజీ భార్య హోదాలో.''

''కాళ్ళిరక్కొడతాను.''

''చంద్రమతి రోల్ వేయబోతూ అంతేసి మాటలు అనకూడదు మొగుడ్ని''

''అయ్యయ్యో, మీ కాళ్ళు కావండి స్వామి! మీకు పిల్లనిస్తానన్న వాళ్ళవి.''

''ఆల్‌రైట్ ఆల్‌రైట్. పాయింటు కొద్దాం. అహంకారం, కోపం తగ్గించుకోవాలి.''

''గుర్జూగార్జూ!'' బయటనుంచి కేక వినబడడంతో లేచి నిలబడింది శ్యామల. ''ప్రథమ శిష్యుడు, జీవితాంతం మీవద్ద అప్పు పుచ్చుకునేవాడూ అయిన మీ రమణరావుగారి ఆర్తనాదం వినబడిందికదూ! తెల్లవార్లూ కొత్త సంవత్సరాన్ని పిలవడంతోనే జీతం అంతా ఖర్చయిపోయుంటుంది. ఇప్పుడు 'కొత్త సంవత్సరంలో సరదా'కి మీ సహాయంకోసం వచ్చివుంటాడు. సిగ్గుండాలి.''

''అతనికా నాకా?''

''ఇద్దరికీనూ. పెళ్ళాం బిడ్డలు అలో లక్ష్మణా అని పీడి ప్రాణాన పడి ఏడుస్తుంటే పీడికి తాగేందుకు, గుర్రాల్ని కమాన్, కమాన్' అని పిల్చేందుకూ ఎక్కడలేని డబ్బూ చాలడంలేదు అందుకు మీ సహాయం'' అంటూనే విసురుగా లోపలికి వెళ్ళిపోయింది శ్యామల.

రమణరావు వచ్చి కూర్చున్నాడు. ముఖమంతా గాలితో పంపుకొట్టినట్లుగా వుంది ''రాత్రంతా నిద్రలేదు గురువుగారు'' అన్నాడు.

భాస్కరం ఏమీ మాట్లాడలేదు.

''రాత్రి వస్తారనుకున్నాం ... టెన్ – ట్వెంటీ వేశాం సంవత్సరానికి ఆఖరుకదా అని.''

''సంవత్సరానికేగాని నీ జీవితానికి కాదుగా!''

నవ్వాడు రమణరావు. ''ఇంకా ఎన్ని సంవత్సరాల నిలా ఆహ్వానించాలో. అప్పుడే నన్ను పంపించేయకండి మరి. మీరొస్తారని తెగచూశా – రాలేదేం?''

''రాలేదు'' అన్నాడు భాస్కరం ముక్తసరిగా.

''అర్థమయిందిలెండి గుర్జూగార్జూ, ఇంట్లో 'ఎమర్జెన్సీ డిక్లేర్' అయుంటుంది. అందుకే నా పద్ధతి మంచిది. ఇంటికి వెళ్ళి ముఖం చూపిస్తే ఈ ఇబ్బందులొస్తాయి. నేరుగా వెళ్ళి ముగ్గులో కూర్చుంటే రుద్రుడికూడా తెలియదు ఎక్కడుండీను.''

''రాత్రి మీ ఇంట్లో పిల్లలు, మీ ఆవిడా తిండి తిన్నారంటావా?'' అడిగాడు భాస్కరం.

గబుక్కున తలెత్తి అతనివంక చూశాడు రమణరావు. ''గురువుగారేమిటి చిత్రంగా మాట్లాడుతున్నారీరోజు. ఇంట్లో మరీ గొప్ప ప్రమాదమే జరిగినట్లుందే నిన్న! పదండి సార్ అలా వెళ్ళి 'ఎ స్మాల్ క్వాంటిటీ' తగిలిస్తే ఈ ధోరణి పోయి నూతనోత్తేజం, నవయౌవనం'' అని నవ్వి ''మిమ్మల్ని వదిలేస్తే కుంకుమ బొట్టెట్టుకుని గుళ్ళు గోపురాల్లోకి వెళ్ళిపోయేట్టున్నారు ఖర్మ! అక్కయ్యగారు మంచి కంట్రోలే పెట్టారు ముఖం కడిగారాలేదా? లేవండి మరి.''

''నేను రాను.''

''రానంటే ఎలా, భలేవారే. రాత్రి కూడా అంతా బోసిపోయింది.''

''డబ్బుల్లేక ఇబ్బందిపడుంటారు పాపం.''

''నిజం గుర్జూగారు, రాక్‌ఫెల్లర్‌లాగా మీరలా కూర్చుంటే కదా మావంటి బీదా బిక్కీ బతికేది! రాజా ఆదుకున్నాడనుకోండి. ఏమయినా ... లేవండి.''

''నేను రానని చెప్పానుగద!''

తెల్లబోయాడు. ''నిజంగా మాట్లాడుతున్నారా? కొత్త సంవత్సరం జోకా?''

కోపం వచ్చింది భాస్కరానికి. ''నిజం నూరుపాళ్ళదే ఎప్పుడూను. నేను రాను.''

కాసేపు మాట్లాడలేదు రమణరావు. ''పోనీ ఒక వందిటు పారేయండి. మీ పేరు చెప్పుకుని కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతాను''

''పైసా ఇవ్వను.''

''సర్లెండి. మనకిది మామూలేగా. అవతల టైమయిపోతోంది.''

''చూడు రమణరావు, ఒక్కటే మాట నాది ఇవ్వను.''

''అంటే ఏమిటి మీరనేది?''

''ఇవ్వను. తాగి తందనాలాడేవాడి కివ్వాలే కాదు, ఇహ ఎన్నడూ ఇవ్వను.''

లేచి నిలబడ్డాడు రమణరావు. ''పోనీ ఒకపని చేయండి. మా ఇంట్లో బియ్యం వున్నట్టులేవు. దానికివ్వండి'' అన్నాడు.

''పద – ఒక బస్తా వేయిస్తాను ... అలానూకాదు. ప్రతిరోజూ మా ఇంటికి రా ఆరోజుకి వేయిస్తాను. లేకపోతే బియ్యం అమ్ముకుని తాగినా తాగ్గలవు.''

అతని ముఖం ఎర్రబడిపోయింది. ''మీరిందాకనుంచి సరదాగా మాట్లాడుతున్నారని ఊరుకున్నాను'' అన్నాడు.

వధువు...?

మంచి సభ్యత, సంస్కారం వివేకం, జ్ఞానం, అందం, ఆనందం, ఔన్నత్యం, రమణీయ హృదయం, చక్కని స్వభావం, ఉన్నత వ్యక్తిత్వం... వాస్తవికంగా పొందగలిగినంత వుండి, ఉత్సాహంతో మంచి విలువైన ఉత్తమ భారతీయ వనితగా వికసించగల సామర్థ్యం ఉన్న వధువు (Age 17-26, fair complexion any graduate) is sought for a రెడ్డి bachelor M S (U.S.A) with similar disposition, అమెరికాలోని కాలిఫోర్నియాలో ప్రస్తుతం మంచి ఉద్యోగం చేయుచున్నాడు

వధువు గౌరవనీయమైన మంచి రెడ్డి కుటుంబానికి గాని, లేక మంచి సంస్కారం ఉన్న ఏ ఇతర కుటుంబానికిగాని చెంది, భారత జాతీయ సంస్కృతి నిండుగా ఉండవలెను **స్వభాష, స్వదేశముపై** ఉండవలసినంత అభిమానం, **స్వశక్తిపై** గట్టి Confidence సహజంగా కలిగి ఉండవలెను

నవనాగరిక సంస్కృతి, ఆధునిక ఆర్థిక విజ్ఞాన కళారంగ మేలుక్రమాలు అనువైనంత వరకు స్వయంగా తెలుసుకొనగలిగే మంచి నేర్పుగాని, లేక సరియైన అభిరుచిగాని ఉండి, నిర్మల భారతీయ సంస్కృతితో పాశ్చాత్య సమాజంలో కొంతకాలం తెలివితో సంతోషంగా ఉండుటకు ఇష్టమున్న వ్యక్తియై ఉండవలెను

శుభ నిమిత్తముగ తెలియజేసిన ఇందులోని వివరాలు ... వధువు, లేక ఆమె తల్లిదండ్రులు సక్రమంగా గ్రహించి సహృదయతతో సముచితంగా సంప్రదించుటలో Improper ఏమీ లేదని సులువుగా అర్థం చేసుకోగలిగినవారై ఉండవలెను Appropriate persons— మిగత వివరాలకు, వధువు వివరాలతో ఈ క్రింది అడ్రసుకి వ్రాయవలెను

MR. REDDY, P O. Box 975,
LOS ANGELES, CALIF. 90028, U S A

"సరదాగా కాదు. నిజంగానే 'నిజం' మాట్లాడుతున్నాను. తిండిలేక మాడుతున్న పిల్లల్ని తలుచుకో. కొత్త జీవితం ప్రారంభించు ఈరోజు నుంచి. దానికెంత సాయం కావాలన్నా చేస్తాను. వీటికి మాత్రం పైస ఇవ్వను."

"ఏమిటండి మీరిచ్చే బోడి పైస? వూరికినే ఇస్తున్నారేమిటి నాకు? మీకు బజార్లో పనులు చేసుకోవడం చేతకాక నాకు ముడుపుగా చెల్లిస్తున్నారు. సినిమాలకి మొదటిరోజు టికట్లు, రైల్లో రిజర్వేషన్లు, బస్సుల్లో సీట్లు — యివన్నీ చేస్తాను కనుక మీరిచ్చారు. ఊరికే యిచ్చినట్లు ఎగురుతారేమిటి? నాకు బజారులో వున్న పరపతిని మీకున్న డబ్బుపెట్టి కొనుక్కున్నారు. బార్టర్ సిస్టమ్! అవునా కాదా?"

భాస్కరరావు మాట్లాడలేదు

"మాట్లాడతారు. నోరు పారేసుకుంటే ఊరుకుంటానేమిటి?... తాగి తందనాలాడే వాడినా! ఇన్నాళ్ళు వాడినే ఇంటిచుట్టు తిప్పుకున్నారు. మీకు రమణరావులు దొరకడం కష్టం మాస్టారూ! నాకు భాస్కరరావులు— రాత్రే ఏర్పాటయ్యారు! వస్తామరి. అవసరమయితే సిగ్గుపడకండి — ఇదివరకటి అగ్రిమెంటు మీదే మళ్ళీ మన స్నేహం కంటిన్యూ చేద్దాం" వెళ్ళిపోయాడు రమణరావు.

భాస్కరం అచేతనుడయి నిలబడి పోయాడు. కాసేపటికి తెప్పరిల్లి వెనక్కి తిరిగితే గది గుమ్మంలో నిలబడి ఉంది శ్యామల.

నవ్వి "హరిశ్చంద్రుడుగారు కూడా ఇటువంటి ఇబ్బందులే పడ్డారనుకోండి. ధర్మరాజు కొంచెం నాడెం అనుకుంటూ... ఇతని స్నేహం పోవడం మంచిదే. బాధ పడకండి అందరూ ఇలానే చెప్తే అతను బాగుపడచ్చుకూడా" అంది శ్యామల.

"బాధపడడంలేదు శ్యామలా, స్నేహన్ని ఇంత పుటుక్కున తెంపగలవాడితో ఇన్నాళ్ళు ఎలా తిరిగానా అని ఆశ్చర్యపడుతున్నాను" అన్నాడు భాస్కరం.

అయితే లోలోపల అతనికీ తెలుసు రమణరావు చెప్పింది వాస్తవానికి దగ్గరలో ఉందని. అవతలివాడు నిజాన్ని అంతగా గ్రహించగలగడమే అతనికి బాధ కలిగించింది. రమణరావుకి అలా గ్రహించగ గే తెలివి

నిజం

ఉందని అతను ఎన్నడూ అనుకోలేదు.

"ముఖం కడుక్కోండి మహానుభావా, ఒక దులుపుడయిపోయిందిగా" అంటూనే బ్రష్ వగయిరాలు అందించింది శ్యామల...

కాఫీ చేతికిచ్చి "మీకోసం ఇంటాయన కూర్చున్నారు ముందుగదిలో" అంది శ్యామల.

"ఆయనకి కాఫీ ఇచ్చావా?" అడిగాడు భాస్కరం.

"మిమ్మల్ని అడిగి ఇస్తానని చెప్పాను ఆయనతో. పాపం ఎదురు చూస్తున్నాడు మీ కోసం" అని నవ్వి "తాగడం, వక్కపొడి వేసుకోవడంకూడా అయింది" అంది.

"అంతా తిక్కమనిషి, తిక్కమాటలూ! నేరుగా మాట్లాడవు" అంటూనే ముందు గదిలోకి వెళ్ళాడు.

"రావోయ్ భాస్కరం, నీతో మాట్లాడదామని రెండు రోజులుగా చూస్తున్నాను" అన్నాడు ఇంటాయన.

"అదేమిటండి, నేనేమయినా కలెక్టర్నా, గవర్నర్నా — అంతగా రెండు రోజులు చూడటానికి?"

నవ్వాడాయన. "అదికాదులే, ఈ రోజు మంచిది. మంచి విషయాలు మాట్లాడేందుకు మంచి చెడ్డ చూసుకోవాలి కద!"

విషయం అర్థం కాకపోవడంవల్ల వినయంగా కూర్చున్నాడు భాస్కరం.

"మా అమ్మాయి లేదూ పార్వతి, దానికి పెళ్ళి సంబంధాలు చూడాలి కద!"

"అవునండి చూడక్కరలేదూ మరి!"

"మీ మేనల్లుడొకడి ఊళ్ళో చదువుకున్నాడే అతనిప్పుడు బ్యాంకులో ఆఫీసరటగా?"

భాస్కరం ఇబ్బందిగా ముఖంపెట్టి 'అవునండి' అన్నాడు.

వింటున్న శ్యామల "బాబాయిగారికి నేనే చెప్తాలెండి." మా మోహన బ్యాంకులో చేరాడండి ఆఫీసరుగా 'అని' అంది.

"అతన్ని చూశానుకదయ్యా, కుర్రాడు బావుంటాడు. వినయం వందనం కలవాడు కద. కదిలించి చూడు మీ అక్కయ్యని బావగారిని. 'ఆశ' ఎంతవరకూ ఉంటుందేం?"

'ఆశ' అన్న మాట నచ్చలేదు భాస్కరంకి. ఒక నిముషం తటపటాయించి "ఆశ అనకండి. మావాళ్ళకి అటువంటి ఆలోచన లేదు" అన్నాడు.

"అహ, నా ఉద్దేశం అదికాదు. కట్నం అన్నమాట. కుర్రాడిని చదివించుకున్నది కట్నం పుచ్చుకునేందుకేననుకో."

"అదీ తప్పే! వాడు మంచి ఉద్యోగం చేస్తాడని. కట్నంకోసంకాదు."

"సర్లెండి బాబాయిగారు, విషయం మాట్లాడండి. వీరివన్నీ నియమాలు కద!"

"నా ఉద్దేశం కట్నమన్నది సంతోషంగా ఇచ్చేది. బేరం ఆడేది కాదు."

"అలాగేలేవయ్యా, నీకింకా లోకం తెలియదులే నేనెన్ని పెళ్ళిళ్ళు చేశానంటావు. ఈ మాటలు, బేరాలు ఎరగనివంటావా?"

"మా కుటుంబంతో సంబంధం చేయలేదు మీరు. అందువలన మావాళ్ల విషయం తెలియదు మీకు. మీరు చూసిన వాళ్లందరూ లౌకికమయిన ఆలోచన కలవాళ్లు కావచ్చును."

ఆయన ముఖం కొంచెంగా చిట్లించాడు. "అక్కడికి మనం ఒక్కరమే పారమార్థికం ఆలోచిస్తాం!... సర్లే. ఇంతకీ మీ మేనల్లుడికి మన పార్వతిని మాట్లాడాలి. వాళ్ళ అడిగిన కట్నం పడేద్దాం. అందులో ఇబ్బందేమీ వుండదు. నీకు తెలుసుకద..."

"మళ్లీ మీరు అలానే మాట్లాడుతున్నారు. 'పడేద్దాం' అనకూడదు. తప్పు మాట అది."

"సర్లెండి బాబాయిగారూ, 'ఇద్దాం' అనండి" అంది శ్యామల.

"చూడమ్మా, నేనిప్పటికి ఎన్ని చూశాను? అనుభవం మీదనే చెబుతున్నాను. కట్నం వాళ్ల అడిగింది పారేయడమే, మనక్కావలసిన కుర్రాడిని తెచ్చుకోవడమే — అవే పెళ్ళిళ్ళు ఈ రోజుల్లో!"

"మావాళ్లు అటువంటివాళ్లు కారని చెప్పాను మీకు. పైగా ఇది-జరిగేపని కాదు."

"ఎందువల్లనో. కట్నం దగ్గర మన చేతి కడ్డంలేదని చెప్పాగా!"

చిరాకొచ్చింది భాస్కరానికి. "ఎంతసేపూ మీరు మీ కోణం నుంచే మాట్లాడుతున్నారు. తెలుగులో 'చేతి కడ్డంలేదు' అన్న మాట దానానికి వాడతారు. కట్నం దానం కాదని గ్రహించండి. అంతకన్నా ముఖ్యం మావాళ్ల మీకన్నా నాకు బాగా తెలుసునని ఒప్పుకుంటారనుకుంటాను. మావాడు మీ అమ్మాయిని చేసుకోడు."

"ఎందుకో?"

"ఎందుకేమిటి? అదంతే!"

"అవునయ్యా ప్రతిదానికి కారణం వుంటుందికద! అదేమిటి అనే నేనడిగేది."

"మీ అమ్మాయి పొట్టి."

తెల్లపోయాడాయన.

"అందువల్ల మావాడికి నచ్చదు."

"అదేమిటి పొట్టి అయినంతమాత్రాన... కావాలంటే మరో రెండువేలు వేసుకోమను."

"చూడండి మాస్టారూ, డబ్బు, మనసు— ఈ రెండూ ముందు విడదీయండి" అని కాసేపాగి "మావాడు పొడుగు. మీ అమ్మాయి పొట్టి. ఇది జరగదు" అన్నాడు భాస్కరం.

"ఏమిటమ్మాయ్, మీ ఆయనిలా మాట్లాడుతున్నాడిరోజు. నువ్వు పొట్టి కాదూ? తను పొడుగ్గాదూ? నీకన్న పొట్టిగా వుంటుందా మా అమ్మాయి. తనంతేకద మీ మేనల్లుడు!"

"అవుననుకోండి" నాన్చింది శ్యామల.

"అయితే మరింకేమిటి? కనుముక్కు తీరు లోపంలేదుకద మా అమ్మాయికి. దీపంలాంటి పిల్ల."

"మీ కంటికి" అన్నాడు భాస్కరం.

గభాలున అతనివంక తిరిగి "అదేమిటి, నువ్వేకదుటయ్యా మా అమ్మాయిని 'దీపంలా ఉంటుంది మీ అమ్మాయికేమండి' అంటావు" అన్నాడాయన.

"అన్నాను. కాదనను. కాని అప్పుడు నిజం మాట్లాడలేదు. ఇప్పుడు నిజమే చెబుతున్నాను. మీ అమ్మాయి చూసేవాళ్ళకి బావుండదు."

శ్యామల ఖంగారుపడిపోయింది. "బాబాయిగారూ, తరువాత మాట్లాడుకుందురుగాని ముందాయన్ని స్నానం చేయనీయండి. ఆయన మేనత్త కూతురూ వాళ్ళు వస్తారుకూడా!"

అయితే ఆయన కదల్లేదు. "మా అమ్మాయి బావుండదా?"

"అవును బావుండదు."

"ఏమీ బావుండదా?"

"పాస్ మార్కులు కూడా రావు."

"ఒహో మనం లెక్చరర్లం కద! ఎన్ని వేస్తావేమిటి దానికి మార్కులు?"

"ఇరవయి, ఇరవయి అయిదు మధ్య."

"నాకో?" హేళనగా అడిగాడాయన.

"మీకూ అన్నే. ఆ అమ్మాయి అచ్చం

నిజం

మీ పోలికే!"

"నీకెన్ని వేసుకుంటావు?"

"ఏభయి అయిదు."

"అయితే నువ్వు బావుంటావన్నమాట!"

"బాగు అన్నది రెలెటివ్. చాలామంది కన్న బావుంటాను అని మాత్రం చెప్పగలను."

నవ్వింది శ్యామల. "వాల్యుయేషన్ కరెక్ట్‌గానే ఉందిగాని, లేవండి బాబు స్నానానికి."

లేచి నిలబడ్డాడు భాస్కరం. అతనికీ ఆయనతో మాట్లాడటం ఇబ్బందిగానే ఉంది.

"తనకి తను మార్కులేసుకునేప్పుడు ఎవ్వరయినా ఇంతేలే! అవునూ ఈ 'నిజం' మాట్లాడటం ఎప్పటినుంచో మనకి?"

"ఇదివరక్కూడా పెద్దగా అబద్ధాలు చెప్పినవాడినికాను నేను. ఈరోజు నుంచీ మాత్రం నిజం తప్ప మరోమాట మాట్లాడను."

"అయితే నేనెటువంటి వాడిని?"

"ఏమిటి బాబాయిగారు మీరు కూడా, ఆయనేదో చాదస్తం మొదలెడితే రెచ్చకొడతారు? రండి మహానుభావా స్నానానికి."

"ఆగవమ్మా. చెప్పవయ్యా నేనెటువంటి వాడిని?"

"డబ్బు యావ మీకు. సంపాయించిన దానితో తృప్తిపడరు. ప్రతిదీ డబ్బు చుట్టూ తిరుగుతోందనుకుంటారు. డబ్బుతో కొనలేనివి వున్నాయని గ్రహించి దెబ్బతింటారు."

"మాఆవిడ ఎటువంటిది?"

"మంచిది. మీరంటే భయం పాలు ఎక్కువ. ఆవిడకి పుణ్యకార్యాలకి ఖర్చుపెట్టాలని వుంటుంది. మీ నోటికి ఝడిసి ఊరుకుంటుంది"

"నీకు నేనంటే గౌరవమా భయమా?"

"రెండూ లేవు. అనవసరంకూడా. మీకు డబ్బవసరం. నాకు ఇల్లు అవసరం. ఇచ్చి పుచ్చుకుంటున్నారు."

కాసేపు ఎవరూ మాట్లాడలేదు. తరువాత "నేను కనుక వూరుకుంటున్నాను. మరొకడయితే ఒక నెల టైం ఇచ్చేవాడు ఇల్లు ఖాళీ చేసేందుకు. నేనయినా ఆదుగో ఆవిడ్ని చూసి ... చూడమ్మా శ్యామలా, పిచ్చి కుదిరించి, రోకలి తలకి చుట్టండి అన్నట్టు వెనకటి కిటువంటివాడే! పిచ్చి ముదురుతోందని నా అనుమానం. లేదూ నిజంగానే చాదస్తం అయితే నయానా భయానా చెప్పి ఈ అలవాటు మార్చు. లౌక్యం వుండాలి దేనికయినా. సూర్యుడ్ని ఎవరూ నేరుగా చూడరు, చూడలేరు. రంగుటద్దాల్లోంచిగాని, మసిబూసిగాని చూస్తారు. నిజం కూడా అలాంటిదే. ఎండకన్నా నీడలో సుఖం వుంది.

భాస్కరంగారూ, మీ మేనల్లుడ్నే మీక్కూడా తెలియకుండా ఖాయం చేయగలను మా అమ్మాయికి. కాని చేయను. కారణం అతనిక్కూడా ఇటువంటి వెర్రే వుంటే పిల్లదాని గొంతు కోసినవాడినవుతాను" అంటూనే వెళ్ళిపోయాడాయన.

"ఇప్పుడు తమరు చన్నీళ్ళు పోసుకున్నా అవి వేడెక్కిపోతాయి. అంత వేడిగా ఉంటుంది శరీరం. పదండి పదండి" అంటూ శ్యామల లోపలికి దారితీసింది. భాస్కరం కదలలేదు.

"ఈరోజే మీ మేనత్తగారి అమ్మాయి, ఆవిడ పేరేమిటి? ..."

"సునంద."

"ఆ, సదరు నందగారు రావడం. బావగార్ని చూసేందుకు వస్తోందికద. త్వరగా స్నానం ముగించుకుని ముస్తాబయి కూర్చోరూ మరి! పదండి" అంది శ్యామల. భాస్కరం కదిలాడు.

మధ్యాహ్నం కాఫీలవేళకి వచ్చారు సునంద, ఆమె భర్త రావుగారు. వస్తూనే "మీ పెళ్ళికి రాలేకపోయాం బావా, మీ ఆవిడ ఎలా వుంటుందా అని చాలా చాలా ఊహించాననుకో. నిజమండీ — మీ పేరు శ్యామలే కదూ" అంది సునంద.

"మీ ఊహల్లో ఉన్నట్లు లేను కదూ!"

"ఎలా కనుక్కున్నారు? నిజమే మీరన్నది."

నవ్వింది శ్యామల. "వివేకానందుడి కథ ఎవరో చెప్పారులెండి. మనిషి దేముడిని గురించి ఊహించేప్పుడు తనలాంటి ఆకారాన్నే మరింత అందంగా ఊహిస్తాడుట. అదేకనక గేదెకి దేముడ్ని గురించి ఊహించే శక్తి ఉంటే మరింత పెద్ద పెద్ద కొమ్ములతో ఇంకొంచెం నల్లగా ఉండే గేదెలా ఉంటాడని ఊహించుకుంటుందిట. అంటే మనమెలా ఉంటామో మన ఊహ కూడా దాని పరిధిలోనే ఉంటుంది. మనం ఎరగనిదానిని మనం ఊహించలేము కద!"

సునంద కూడా నవ్వేసింది. "ఇంతకీ నేను మనిషినా, గేదెనా మీ ఉపమానంలో – ఏదంటారు ?" అంది నవ్వుతూనే.

"ఛ, ఛ అప్సరసలా మీరుంటే అంత మాట అంటానుటండి ? మీరు పొడగ్గా ఉన్నారు. కనుక నేనూ అలానే ఉంటానని ఊహించుకుని ఉంటారు. అవునా ?" అడిగింది శ్యామల.

"కరెక్ట్" ఎవ్వుతూ అంది సునంద.

"మన సంభాషణల్లో పడిపోయి అన్నయ్యగారికి ఏంకావాలో మరిచేపోయాం."

"ఆయనకేమీ అక్కరలేదు. వాళ్ళాఫీసు ఈ ఊళ్ళో ఎక్కడుందో చెబుతే చాలు. ఇక్కడే కాదు. ఏ వూరెళ్ళినా ఆయన క్కావలసిందదే ! అక్కడికి వెళ్ళిపోయి సరిగ్గా మవం బయలుదేరే వేళకి వస్తారు. నేనాయనకి రెండవ భార్యని" అని నవ్వి "అర్థమయిందిగా మొదటిది వాళ్ళ ఆఫీసు" అంది.

"ఆయన అడగటం, నేను చెప్పడం – వారు వెళ్ళిపోవడం అన్నీ జరిగిపోయాయి సునందా ! 'ఏమీ అనుకోకండి' అన్నాడు. అనుకోనని చెప్పాను. ఇన్‌ఫాక్ట్ – ఆయన గురించి నువ్వు చెప్పింది రైటేలావుంది. రావడమే ఆఫీసు విషయాలు మొదలెట్టాడు" అన్నాడు భాస్కరం.

"అవును బావా, ఒక ముద్దూ ముచ్చటా ఏమీ ఉండవు. 'డాలీ నీకింకేమయినా కావాలా ?' అంటారు మాట్లాడితే. కొండ మీది కోతి కావాలంటే ఆ కొండనీ, కోతినీ రెంటినీ ఇచ్చేసి 'అమ్మయ్య' అనుకుని వెళ్ళిపోతారు వాళ్ళ ఆఫీసు మఠాలోకి. సరే ఆ ఆఫీసుకి వెళ్ళాక వాళ్ళ బ్రాంచీలు, ప్రమోషన్లు, క్రిందివాళ్ళని తనే రకంగా కంట్రోల్ చేసిందీ – ఇవీ కబుర్లు. ఆఫీసు కారుని, ఆ మానేజర్ని వెంటేసుకు ఇంటికి రావడం 'డాలీ, ఇంకేమన్నా కావాలా' అనడగడం, రాత్రి పడుకునే వేళకి చేరుకుంటారు."

"డాలీ ఏమిటి ?" అన్నాడు చిరాగ్గా భాస్కరం.

పక పక నవ్వింది సునంద. "అదికాదు బావా ! నేను డాల్‌లా అంటే బొమ్మలా ఉంటానుట. ఆ బొమ్మ అలానే ఉండాలిట ! అందుకని నాకు దిగుళ్ళూ, కోపాలూ ఏవీ రాకూడదుట."

భాస్కరం మాట్లాడలేదు. శ్యామలకి

నిజం

మాత్రం అంతెత్తు మనిషి, భర్తని గురించి 'ముద్దు, ముచ్చటా లేదు' అనడం ఎబ్బెట్టుగా అనిపించింది.

"రాత్రి పదికి మా ట్రయిన్. బాంబేలో కాన్ఫరెన్సుట..."

"ఏమిటి ఈ రాత్రికే – మీరుండండి పోనీ. ఆయన వెళ్ళివస్తారు."

"అమ్మో ! మీకు తెలియదు శ్యామలగారు, సొసైటీలో ఆడది పక్కన వుండాలి. మళ్లీ సరదాలకి ఏకాంతాలూ కావాలి. మా బావ రాములవారిలాంటి వాడు కనుక మీ పని హాయిగా వుంది."

సాయంత్రం శ్యామలకి పేరంటం కార్యక్రమం ఒకటి తగిలింది. 'రాకపోతే నామీద ఒట్టే' అని చేయి గిల్లి మరీ వెళ్లింది దుర్గ. పైగా ఆమెకీ పేరంటంకి వెళ్లడం ఇష్టం. ఇంట్లో సునందని వదిలి వెళ్లడం సభ్యత కాదు. పేరంటానికి రావడానికి ఆమె ఇష్టపడకపోవచ్చును.

ఆమె పడుతున్న బాధ గ్రహించింది సునంద. "మీరు వెళ్లిరండి ! నేను – రావడం అభ్యంతరమని కాదు – నాకూ చిన్నప్పుడు సరదానే కాని ఎవ్వరినీ ఎరగను కద ! ... సో ... మీరు వెళ్లిరండి. మా బావతో కబుర్లు చెప్పుకుని చాలాకాలం అయింది. ఏం బావా, నీకు పనేమయినా వుందా ?"

"లేదు. నువ్వింట్లో వుంటానంటే పని వున్నా వెళ్లను."

ముందు గదిలో కూర్చునివున్నారు. ఒకసారి వాళ్లవంక చూసి "వంటింటి తలుపు దగ్గరగా వేశాను. భయమేమీ లేదనుకోండి. పనిమనిషి మళ్లా వస్తానంది, టిఫెన్ ప్లేట్స్ అవీ కడిగేందుకు. నేను వెడుతున్నాను. ఒక గంటలో వస్తాను అప్పటిదాకా బావామరదళ్ళు మాట్లాడుకోండి" అని నవ్వి బయటికి వెళ్లిపోయింది.

భాస్కరం భార్య వెళ్లినవైపు చూసి సునందవైపు చూశాడు. "నీకు ఒళ్ళొచ్చింది సునందా" అన్నాడు నవ్వుతూ.

"బెలూన్‌లా వున్నానంటావు."

"ఛ, నువ్వు ఆడవాళ్ళల్లో చాలా పొడుగు తెలుసా ?"

"అవును. ఐ నో ఇట్."

"మరి నీకెంత లావొస్తేమాత్రం భయమేమిటి ? అయినా అంతగా రాలేదు కూడా. చాలా కొంచెంగా - నీ శరీరం బాగా పరిచయం వున్నవాళ్లకే తెలుస్తుందన్న మాట."

"అంటే?" అతని ముఖంలోకి చూస్తూ అంది సునంద.

"అంటే – ఐ మీన్ – నీ పొడుగు వగయిరా బాగా తెలిసినవాళ్ళు."

"మా ఆయన ఎప్పుడూ అనలేదు ఆమాట" అని నవ్వింది.

"దెన్ ఐ మే బి రాంగ్. నా ఉద్దేశం తప్పు కావచ్చును."

"కాదు, నువ్వు చెప్పిన మాట నిజమే. నా శరీరంతో నాకు బాగా పరిచయమేకద ! ఫొటో దిగినట్లు నా మనసులో ఎప్పుడూ మెదులుతూనే ఉంటుంది కద ! నీకూ అంతగా గుర్తుంటేనే చెప్పగలవు నువ్వు కూడా !"

"రైట్. అంతగానూ గుర్తున్నావు" అన్నాడతను.

అంతలో చప్పుడేదో అవడంతో "వంటింట్లో చప్పుడయినట్లుంది. చూసి రానా ?" అడిగింది సునంద.

"నో. చెప్పిందిగా శ్యామల, పనిమనిషి వస్తుందని. అయినా లెట్ ఆల్ అదర్ థింగ్స్ గో టు హెల్. అలా కూర్చో నాకెదురుగా. చాలు."

కాసేపు అతనివంక చూసి "మా ఆయన నాకు మాచ్ అయాడంటావా పొడుగులో ?" అనడిగింది.

"ఎంత మాత్రం కాదు. 'వరహీనం' కాని పొజిషన్ – మైగాడ్ ! అతనితో ఇంటర్వ్యూ కావాలంటే గంట వెయిట్ చేయాలి నాలాంటివాళ్ళు తెలుసా ?"

"నేనూ రాత్రి పదింటిదాకా వెయిట్ చేయాలి. నీకు తెలుసా అది ?"

భాస్కరం మాట్లాడలేదు.

"ఏం బావా, సూటిగా ఒక్క మాట అడుగుతాను. నేనంటే నీ కిష్టంలేదా ?"

"చచ్చే ఇష్టం."

"మరి..." ఆమె గొంతు గాద్గదికం అయిపోయింది. "మరి నన్నుగురించి డాడీతో ఎప్పుడూ ఎందుకు మాట్లాడలేదు బావా ?"

భాస్కరం తలవంచుకున్నాడు.

[42వ పేజీ చూడండి]

"నేను చూసేందుకేగాని పెళ్ళి చేసుకునేందుకు పనికిరాననుకున్నావా ?"

"అదేం మాట సునీ, నాకంత అదృష్టం కలిగేదా ?"

గభాలున లేచి అతని కెదురుగా వచ్చి కూర్చుంది సునంద. "నా కళ్ళల్లోకి చూడు బావా... నీ కళ్ళకే కనక చదివే శక్తి ఉంటే నా కళ్ళలో ఏం కనబడుతోందో. నీ మనసుకి చూసే శక్తి ఉంటే చూడు బావా.. నా గుండెల్లో ఏ రూపం ఉందో ను... నువ్వు. నీ రూపం" వెక్కి వెక్కి ఏడ్చేసింది.

భాస్కరానికి ఏంచేయాలో తోచలేదు. "సునీ, ఏమిటిది పిచ్చిపిల్లలా! అయిపోయిం దానిగురించి అంత అప్‌సెట్ అవుతావేం. అతనికేం... రావు... ఎంత మంచివాడు ?"

"చాలా మంచివారు. కాదనను. నేనాయన కళ్ళకి చిన్న పిల్లని. బంగారపు బొమ్మని. 'రావుగారి భార్య ఎంతందమయిందో!' అని పిలచుకోవడం కావాలి ఆయనకు. అటువంటి మెచ్చుకోలు వస్తుందనుకున్నప్పుడే నన్ను వెంట తీసికెడతారు ఆయన దగ్గరున్న షో కేసులో అతి అందమయిన ఖరీదయిన బొమ్మని నేను!

కాని ఆ బొమ్మ మనస్సెక్కడుందో ఎవ్వరికీ అక్కరలేదు" అని కాసేపాగి "ఎందుకడగలేదు బావా మా డాడీని అడుగుతే నేనాయన్ని ఒప్పించేదాన్ని కద!" అంది.

"ఎలా అడగమంటావు సునీ, మీ నాన్న అంతస్తు ముందు నేనెంతవాడిని! ఆయన నీడన, ఆయన సాయంతో చదువుకున్నవాడిని. నాకంత సాహసం ఎలా వస్తుంది. అయినా ఆగర్భశ్రీమంతురాలివి నిన్ను చేసుకుని ఏం సుఖపెట్టగలను ?"

"నో, నో బావా — ఈ అర్థంలేని ప్రశ్నలతో నా జీవితాన్ని పాడుచేశావు. నీ పేరు చెప్పి గంగలో దూకమంటే దూకి వుండేదాన్ని నేను. నువ్వంటే అప్పటికీ, ఇప్పటికీ ఎంత ఇష్టమో నీకు తెలియదు"

"అలా అనకు. తెలుసు."

"తెలిసి ఏమిటి నువ్వు చేసింది ?"

"నీకిప్పుడున్న ఈ అంతస్తు, ఈ హోదా నేనివ్వగలనా సునందా! విమానాల్లో తిరుగుతున్నావు...నీకు తెలియదు సునందా, నాకు కావలసినది నీ సుఖం."

"సుఖం. నీ దృష్టిలో ఇదంతా సుఖం అవునా బావా! చాలా సుఖపెట్టావు నన్ను

నిజం

[26వ పేజీ తరువాయి]

వదిలించుకుని! ... పోనీ ఒక్కమాట అడుగుతాను నిజం చెబుతావా బావా ?"

"నిజం తప్ప అబద్ధం అన్నది లేదు నాలో. అడుగు."

"నేనంటే నీకు ప్రేమ వుందా ?"

"నన్ను ఆ ప్రశ్న అడుగుతావా! ఒక్కముక్కలో 'నా సర్వస్వం' నువ్వే అని చెబుతే చాలా ?"

"మరి ఈ మాట నాతో యెన్నడూ చెప్పలేదేం బావా ?"

"మనిషి 'లౌక్యం' పేరుతో అబద్ధాలు ఆడవలసివస్తుంది నిన్నటిదాకా నా జీవితమూ అంతే! అందుకని మనసువిప్పి చెప్పలేకపోయాను. ఇప్పుడు నిజం తప్ప మరోమాట మాట్లాడటంలేదు"

"ఇప్పటికీ నీ మనసులో నాకు స్థానం వుందా బావా ?"

"ఉంది. మనసునిండా నువ్వే!"

"థాంక్స్ బావా" అని కాసేపు తటపటాయించింది సునంద. చివరికి "మరి మీ ఆవిడంటే ఇష్టమేనా నీకు ?" అనడిగింది సూటిగా అతని కళ్ళల్లోకి చూస్తూ.

"నాకు..."

అతని మాట పూర్తికాకుండానే వంటింట్లో పళ్ళెం ఒకటి పెద్ద చప్పుడు చేస్తూ పడిపోయింది

"పిల్లిలాగుంది" అని పరుగెత్తింది సునంద లోపలికి.

వెలవెల బోతున్న ముఖంతో నిలబడి వున్న శ్యామలని చూసి "మీరెప్పుడొచ్చారు" అనడిగింది.

"ఇప్పుడేనండి. నేను ఎదురువస్తుంటే బయటకుపోయే దారిలేక నా మీదికే దూకింది పిల్లి. నేను ఆ ఖంగారులో ఆ పళ్ళెం మీద పడిపోయాను."

"ఓహ్, ఇందాకొకసారి చప్పుడయింది. అప్పుడు వచ్చివుండాలి పిల్లి లోపలికి. పేరంటం అప్పుడే అయిపోయిందా ?"

"లేదు. ప్రెజెంటేషన్ మర్చిపోయి వెళ్ళాను. తిరిగి వచ్చేశాను. ఇక వెళ్ళనులెండి. రేపివ్వచ్చు వంట కావాలికద ముందు. అన్నయ్యగారు వచ్చేస్తారో ఏమిటో" అంది శ్యామల ఖంగారుగా.

"రావుగారా, వారు సావు తక్కువ పదికి కారు హారన్ మోగిస్తారు. అప్పుడు నేను వెళ్ళి కారెక్కాలి. కనుక నాకు మాత్రం వండండి. మీ ఇంట్లో తృప్తిగా భోజనం కూడా చేసి వెడతాను" అని నవ్వుతూ "అవునూ రావుగారు మీకు అన్నయ్య వరసెలా అవుతారు? పోనీలెండి ఏదో ఒకటి" అంది సునంద

ఇదంతా చూస్తూ నిలబడ్డ భాస్కరం శ్యామల వంక ఒకసారి చూసి మాట్లాడకుండా ముందు గదిలోకి వెళ్ళిపోయాడు

సరిగ్గా సావుతక్కువ పదికి హారన్ మోగింది. సునంద కారులో కూర్చుంటూ "నే చెప్పలేదూ మీ అన్నగారి సంగతి? ... వస్తా బావా! థాంక్స్ — మీ ఆతిథ్యానికి" అంది.

రావుగారు "డాలీ, మీల్స్ తీసుకున్నావా?" అనడిగారు.

"లేకపోతే వీళ్ళు ఒదులుతారా నన్ను" అంది సునంద నవ్వుతూ

"థాంక్సండీ మా డాలీ ఆనందమే నాదీను."

కారు వెళ్ళినవైపు చూస్తూ నిలబడిన శ్యామలని "పేరంటానికి వెళ్ళి వెంటనే తిరిగి వచ్చేశావు కదూ" అడిగాడు భాస్కరం.

శ్యామల మాట్లాడకుండా లోపలికి వెళ్ళిపోయింది.

పడుకోబోయేముందు "కొత్త సంవత్సరం మొదటిరోజున నాదొక కోరిక వుంది. తీరుస్తారా?" అనడిగింది శ్యామల

"తప్పకుండా."

"'నిజం' మాట్లాడే ఈ వ్రతాన్ని మానేసి మామూలుగా వుండండి అదే పదివేలు నాకు" అంది.

భాస్కరం ఆమెవంక చూసి నవ్వి దుప్పటి మీదికి లాక్కున్నాడు.

తెల్లవారుఝామున మెలకువ వచ్చిన శ్యామల భాస్కరాన్ని తట్టిలేపి "నిన్న సునందతో మీరన్న మాటలన్నీ నిజమేనా?" అనడిగింది.

"పిచ్చిపిల్ల నిజమని నమ్మింది ఆమె మనసు తృప్తికోసం అలా చెప్పాను" అన్నాడు భాస్కరం.

అతని దుప్పటిలో ఆమెకు చోటిచ్చాడు జరిగి వెచ్చగా పడుకుంది శ్యామల ●